## వైఎస్ఆర్‌సిపి అరాచక పాలనకు చమరగీతం పాడాలి

**-శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి**



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

**పెనుకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సివి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలనకు చమర గీతం పాడేందుకు సంసిద్ధులు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ, సోమందేపల్లి, గోరంట్లమండలం కన్వీనర్లు, గ్రామకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశంపార్టీ బలోపేతంచేయడానికి మూలస్తంభాలుగా గ్రామకమిటీ అధ్యక్షులు, కార్యదర్శులుండాలన్నారు. అధ్యక్షులు, కార్యదర్శిలు ప్రజలకు అనుసంధానంగా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించి దుర్మార్గపు ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ , మండల కన్వీనర్లు నరహరి, సోమశేఖర్, సిద్ధలింగప్ప, సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మండలాలలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**రామగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త :** 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఈ రోజు రామగిరి శాఖ గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.ఆంజినేయులు, సీనియర్ లెక్చరర్ కె.నాగభూషణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకోవడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం వారు అక్షరాస్యత పెంపొందించుటకు ఎంతో విలువైన పుస్తకాలను ప్రజలకు చేరువచేయుటకు గ్రంథాలయాలను ఏర్పాటు చేశారని, విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞా ఒన వాంతులు కావాలని తెలియజేశారు. అలాగే సీనియర్ లెక్చరర్ కె.నాగభూషణం మాట్లాడుతూ.. పాఠ్యపుస్తకాల మీదనే కాక అన్ని రకాల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి రోజు గ్రంథాలయాలని సందర్శించి ఏదో ఒకటి చదవడం ఒక క్రమశిక్షణ కలిగిన జీవనానికి నిదర్శనం అని, కాబట్టి గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకుని అన్ని అంశాలపై పట్టు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికిగ్రంథాలయాధికారి ఎస్.వెంకటేష్, రామాంజినేయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## 4 గంటల తర్వాత అగళి నుంచి బస్సులే లేవే.. !

**అగళి, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళి నుంచి సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఒక్కటంటే ఒక్క బస్సు సౌకర్యం కూడా లేక పోవడంతో ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 10 గంటలకు అష్ట కష్టాలు పడి ప్రభుత్వఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా సంస్థలకు కార్యాలయాలకు వస్తున్నారు కానీ కనీసం తిరుగు ప్రయాణం సమయంలో 4 గంటల తర్వాత ఒక్క ఆర్టీసి బస్సు కూడా లేక పోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం పని ముగించుకుని తిరిగి గమ్యస్థానానికి చేరుకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. గత ఆరు నెలల క్రితం తిరుగు ప్రయాణం అప్పుడు బస్సు సౌకర్యం ఉండేది. దానిని తొలగించడంతో ఉద్యోగస్తులు, టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత రవాణా శాఖ అధికారులుచొరవ తీసుకుని సాయంత్రం ఐదు గంటలకు ఒక ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఎస్‌డిజిపై ఇంటింటా సర్వే

**అగళి, నవంబర్ 15 ప్రభాతవార్త :** ఎస్‌డిజి కార్యక్రమంపై ఇంటింటా సర్వే నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 14 నుంచి 18వ తేది వరకు వాలెంటీర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయితీ సిబ్బందితో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల స్త్రీల రక్తహీనత, గర్భిణీల రక్త హీనత, ఐదు సంవత్సరాల బాలికల కుంగిపోతతోపాటు ప్రాథమిక విద్యకు సంబంధించి 1 నుంచి 8వ తరగతి వరకు పాఠశాలలో పాఠశాల విద్యా, మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి. 10 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల వారికి పాఠశాలలో మౌలిక సదుపాయాలతోపాటు మరుగుదొడ్ల సౌకర్యం, ముఖ్యంగా బాలికలకు మరుగుదొడ్ల సౌకర్యం, నీటి వసతి ఉన్నాయా లేదా అనే దానితోపాటు డ్రాపౌట్స్ వివరాలను ఈ సర్వేలో ఇంటింటికీ వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారని ఎంపిడిఓ తెలిపారు.

## చెరువు ఊట నీరు వెళ్లేందుకు సిమెంటు పైపులు ఏర్పాటు

**రొద్దం, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని లక్సానిపల్లి చెరువు కట్ట కింద ఉన్న రోడ్డుపై చెరువు నుండి ఊట నీరు ప్రవహిస్తున్నందున రోడ్డు గుంతల మయంగా మారి రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిందని.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ దృష్టికి గడపగడప కార్యక్రమంలో గ్రామాల ప్రజలు తెలియజేశారు. ఇందుకు ఎమ్మెల్యే శంకర్ నారాయణ స్పందించి చెరువు ఊట నీరు వెళ్లడానికి సిమెంటు పైపులు వేయించు అని సర్పంచ్ భర్త శేఖర్‌రెడ్డికి తెలుపగా చెరువు ఊట నీరు రోడ్డుపై ప్రవహించకుండా సిమెంటు పైపులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేస్తున్న సిమెంటు పైపులైన్ ఏర్పాటు పనులను ఎంపిపి చంద్రశేఖర్ పరిశీలించారు.

## నేడు గడపగడపకు మన్న ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-కన్వీనర్ బోయ తిమ్మయ్య**

**రొద్దం నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దందేపల్లి కల్లుకుంట గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వకార్యక్రమం నిర్వహించడం జరుగునునని.. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరవుతున్నారని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎంపిపి, వైస్ ఎంపిపిలు ఎంపిటిసి సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, సింగిల్ విండో అధ్యక్షులు, పంచాయతీ కన్వీనర్లు, బూత్ లెవల్ కన్వీనర్లు అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని విజయవంత చేయాలని కోరారు.

## చెరువులో పడి మహిళ మృతి

**అమరాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ఎస్సీ కాలనీలోనివాసముంటున్న రత్నమ్మ (40 ) అనే మహిళ చెరువులో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఎస్సీకాలనీలో నివాసమున్న మల్లేశ్వరప్పతో రత్నమ్మకు గత 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత ఆరు సంవత్సరాల క్రితం భర్త నుంచి ఆమెవిడిపోయి తనతల్లివద్దఉండేది. అయితేఆమెకు మూర్ఛవ్యాధితో పాటు వివిధఅనారోగ్యసమస్యలతో బాధపడుతుండగా భరించలేక అమరాపురం చెరువులో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు వాహనాల వేలం

**గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త :** గుత్తి సెబ్ సర్కిల్ పరిధిలో నాటు సారా, మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలం నిర్వహించనున్నట్లు సెబ్‌సిఐ వరలక్ష్మితెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసక్తిగలవారు దరావత్తుచెల్లించి వేలంకుహాజరు కావాలన్నారు. మరిన్నివివరాలకు స్టేషన్‌లోసంప్రదించాలని ఆమె సూచించారు.

## సంక్షేమ పథకాలకు అర్హతే ప్రామాణికం

**-కడదరబెంచిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి**



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

**విడవనకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త :** అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కడదరబెంచి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామస్తులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలో అనే ఆలోచనతో పరిపాలన చేయగా నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి హనుమంతు, వైస్ ఎంపిపి కరణం పుష్పావతి, పార్టీ మండల అధ్యక్షులు బసన్న, సర్పంచు ధనలక్ష్మి, నాయకులు దేవరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, రవిరెడ్డి, గడేకల్లు ఎంపిటిసి ఓబులేసు, రాము, మాలపురం రామాంజినేయులు, అమర్‌నాథ్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలు పోసే పండుగ



పాలు పోసే పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర నవంబర్ 15 ప్రభాతవార్త;** నియోజకవర్గంలోని రోళ్ల మండలంలోని గొల్లహట్టి గ్రామంలో షష్ఠి సందర్భంగా పాలు పోసే పండుగలను తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర ంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, సన్నతిమ్మప్ప, వైస్ ఎంపిపి సిద్ధగంగప్ప, మాజీ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ గురుమూర్తి స్వామి,మాజీ ఎంపిపి కిష్టప్ప, జనరల్ సెక్రెటరీ జికె,ఈరన్న,పంచాయతీ కన్వీనర్ నాగరాజు, భూతేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ,రమేష్, కార్యదర్శి నాగేంద్ర, యువ నాయకులు నగేష్,మారుతి, వెంకటేష్,అగ్రహారం నారాయణప్ప, మారన్న,దాసప్ప,నాగేంద్రప్ప,రామకృష్ణ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధికి రూ.50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**గుంతకల్లు టౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** రాయలసీమ సమగ్ర అభివృద్ధికి 50 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. పాలకుల స్వార్థ ప్రయోజనాల కారణంగా రాయలసీమ రాళ్లసీమగా మారిపోయిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలతో పాటు రైతులకు తాగు, సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 60 అడుగుల రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో రాయలసీమ సమగ్రాభివృద్ధి అవకాశాలు – ఆటంకాలు – పరిష్కారాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసులు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గుంతకల్లు, ఆదోని ప్రాంతాల్లో స్పిన్నింగ్ మిల్లులు మూతపడి అలంకార ప్రాయంగా మిగిలాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడికక్కడే ఆగిపోయి రైతులకు కష్టాలు తప్పడంలేదన్నారు. ప్రధానంగా తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు ప్రాజెక్టలకు నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని వారు కోరారు. నీలం సంజీవరెడ్డితో మొదలుకుని నేటి వైఎస్ జగన్ వరకు రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులు రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారే అయినా రాయలసీమను అభివృద్ధి చేసిన పాపానపోలేదన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రాయలసీమ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి, తిరుపతి, కర్నూల్ జిల్లాల కార్యదర్శులు ఇంతియాజ్, నాగరాజు, గౌస్‌దేశాయ్, నంద్యాల, అనంతపురం, జిల్లాల కార్యదర్శివర్గసభ్యులు నాగేశ్వరరావు, గుంతకల్లు సిపిఎం పార్టీ నాయకులు డి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, జగ్గయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు



తిమ్మారెడ్డిని సన్మానించిన నాయకులు

**మడకశిర నవంబర్ 15 ప్రభాతవార్త;** మండల జర్నలిస్టు అధ్యక్షుడిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన విశాలాంధ్ర తిమ్మారెడ్డిని స్థానిక నాయకులు చందకచర్ల లోని తిమ్మారెడ్డి స్వగృహంలో శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సింగిల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి,మాజీ ఎంపిపి బొజ్జప్ప,సర్పంచ్ ప్రభావతి, దేవాలాల్‌నాయక్, పంచాయతీ అధ్యక్షులు నారాయణస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహప్ప, మాజీ ఆయుకట్ట ప్రెసిడెంట్ మల్లేశప్ప, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గురుసిద్ధప్ప, డీలర్లు కొత్తలం నాగరాజు,హరిప్రసాద్ ,స్కూల్ కమిటీ ఛైర్మన్ ఈరన్న,సుధాకర్, బూత్ కన్వీనర్లు కేపి దివాకర్, పుట్టయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవి,నాయకులు చాకలి రాజు, అశోక్, నిత్యానందం, రఘుపతి, విజయ్, శశిధర్, చిరంజీవి,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే వారికి క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, నవంబర్ 15 ప్రభాతవార్త :** రొళ్ల మండల పరిధిలోని చిగవంతిగట్ట గ్రామంలో ఈ యువకోచ్ చిదానంద తరుపున 5వ రాష్ట్ర స్థాయి ఈ నెల 18, 19వ తేదీల్లో జరిగే షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటున్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులకు తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దుస్తులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసిరెడ్డి, మాజీ సన్నతిమ్మప్ప, వైస్ ఎంపిపి సిద్దగంగప్ప, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ గురుమూర్తి స్వామి, మాజీ ఎంపిపి కృష్ణప్ప, జనరల్ సెక్రెటరీ జికె.ఈరన్న, పంచాయితీ కన్వీనర్ నాగరాజు, భూతేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, రమేష్, కార్యదర్శి నాగేంద్ర, యువ నాయకులు, నగేష్, మారుతి, వెంకటేష్, అగ్రహారం నారాయణప్ప, మరన్న, స్టూడియో దాసప్ప, టిడి పల్లి నాగేంద్రప్ప, నియోజకవర్గ కో ఆర్డినేటర్ రామకృష్ణ శ్రీనాథ్, మారుతి ఉగ్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం

**- గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప**



గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త :** గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి మండలం గజరాంపల్లి గ్రామ సమీపంలో వున్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎటువంటి దుశ్చర్య కారకాలు లేవని కేవలం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించి లక్షలాది రూపాయల ఆస్తి ఆగ్నికి ఆహుతైందని గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప వెల్లడించారు. స్థానిక అర్బన్ పోలీసుసర్కిల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న ఫ్యాక్టరీలో గుర్తుతెలియని అగంతకులు నిప్పు పెట్టడం వల్ల ప్రమాదం సంభవించిందని మమతారెడ్డి ఫిర్యాదు చేసిందన్నారు. ఆ సమయంలో పోలీసుశాఖ, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది సంయుక్తంగా మంటలను ఆర్పివేయడం జరిగిందన్నారు. తదుపరి మమతారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషతో కూడిన బృందం శాఖాపరమైన దర్యాప్తు ముమ్మరం చేసిందన్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన 5 సిసి కెమెరాల్లోని పుటేజి, హార్డ్ డిస్క్‌లను సాంకేతిక నైపుణ్యతతో పరిశీలించామన్నారు. తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఉన్న ఫలంగా విద్యుత్ స్తంభించి షార్ట్‌సర్క్యూట్ అయి నిప్పు రవ్వలు ఎగిసిపడి కార్పెట్‌పై వున్న దుస్తులు, కుట్టడానికి ఉపయోగించు క్లాత్ రోల్ అంటుకోవడంతో మంటలు చెలరేగినట్లు సిసి కెమెరాల్లో కానవచ్చిందన్నారు. అందిన ఫిర్యాదు మేరకు మమతారెడ్డితో పాటు ఆమె భర్త పిజెఆర్ ట్రస్ట్ ఛైర్మన్ జీవానందరెడ్డిని విచారించగా దాదాపు 36 లక్షల రూపాయల ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేశామన్నారు. ఇందులో ఎలాంటి అసాంఘిక శక్తుల ప్రమేయంలేదని కేవలం సాంకేతిక తప్పిదం కారణంగా విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ జరిగి ఈ ప్రమాదం సంబంధించిందని డిఎస్‌పి వివరించారు. అనంతరం తాడిపత్రి నుండి గుత్తి అర్బన్ సర్కిల్ గుంతకల్లుకు బదిలీ అయిన సందర్భంలో ఆయన పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులుతో కేసుల వివరాల గురించి డిఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. చోరీలు నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా టీం ఏర్పాటు చేయాలని సూచించారు. రికవరీకి ప్రాధాన్యత ఇవ్వాలని డిఎస్‌పి తెలియచేశారు.

## చైతన్యకు ల్యాప్‌టాప్ అందజేసిన ఈడిగ సంఘం నాయకులు



చైతన్యకు ల్యాప్‌టాప్ అందచేస్తున్న దృశ్యం

**గోరంట్ల, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని బూదిలి గ్రామానికి చెందిన రవి, అంజలి దంపతుల కుమారుడు చైతన్య గౌడ్ వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల లయోలా కళాశాలలో డిప్లమో మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం కోర్సులో 86 శాతం అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు ఈడిగ గౌడ సంఘం గోరంట్ల మండలం తరుపున చైతన్యను అభినందించి ల్యాప్‌టాప్ అందచేశారు. గోరంట్ల పట్టణంలోని రేణుక యల్లమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ చైతన్యగౌడ్ ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో విద్యార్థికి ల్యాప్‌టాప్ అందచేయడం జరిగిందన్నారు. తమ కుటుంబాల్లో ఒకరైనా ప్రతిభావంతులైతే ఆ కుటుంబానికి వెలుగు అవుతారని బావించి గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చదువుతున్న పిల్లలను ప్రోత్సహించడం వారికి నగదు బహుమతులు అందచేయడం, వారి కోర్సుకు అవసరమైన ల్యాప్‌టాప్ అందచేయడం, చదువుకునే పిల్లలకు నేనున్నాను అనే ధైర్యాన్ని నింపిన మహనీయుడు అయిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఈడిగ గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగౌని కిరణ్ కుమార్‌గౌడ్ బూదిలికిచెందిన శ్రీసాయిచైతన్యగౌడ్ ప్రగతిని మెచ్చుకుని అతని పురోభివృద్ధికి తనవంతు సహకారంగా ల్యాప్‌టాప్ అందించాలని బావించి బాలల దినోత్సవం సందర్భంగా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు బొమ్మగౌని కిరణ్‌కుమార్‌గౌడ్‌ను ఈడిగ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అనంతపురం జిల్లా గౌడ సంఘం కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఆకుతోటపల్లి శివయ్య, మారుతిగౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గ్రంథాలయంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గోరంట్ల, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి చిన్నరమేష్‌నాయక్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శనతో పాటు మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తకపఠనం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు శ్రీనివాసగుప్తా, బాబయ్య, హెచ్‌ఎం చలపతి, గంగాధర్‌నాయక్, అక్కులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విడపనకల్లులో ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సుంకులమ్మ దేవాలయం సమీపంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో, ఏపి శాక్స్ సహకారంతో మంగళవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైల్డ్‌ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీమ్‌జోనల్ సూపర్‌వైజర్ పెద్దన్న, విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాజేంద్రలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే చైల్డ్‌ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీమ్‌జోనల్ సూపర్‌వైజర్ పెద్దన్న హెచ్‌ఐవి సోకిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న వాటిపై తెలియచేశారు. ఈ శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎ నూర్‌మహ్మద్, ల్యాబ్ టెక్నీషియన్ నూర్‌బాష, ఎఎన్ఎంలు మునెమ్మ, జయభారతి, శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పి రేష్మ, సూపర్‌వైజర్ శర్మస్‌వలి, లింక్‌వర్కర్స్ భారతి, డివి నాగరాజు, నాగేంద్ర, ఆశావర్కర్లు శేఖమ్మ, జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గురువారం గోరంట్లలో యదావిధిగా పశువుల సంత ప్రారంభం

**-వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి ఆనంద్**

**గోరంట్ల, నవంబర్ 15 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ మరియు జంతు సంరక్షణ శాఖల ఆదేశాల మేరకు శ్రీసత్యసాయి జిల్లా లోని గోరంట్ల పట్టణంలో యదావిధిగా గురువారం 17వతేదీన వ్యవసాయ మార్కెట్‌యార్డులో పశువుల సంత నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి ఆనంద్ తెలిపారు. ఇటీవల పశువులకు సోకిన లంపి వైరస్ కారణంగా పశువులకు వైరస్ సోకకుండా పూర్తిగా పశువుల సంతను రద్దు చేశారు. అయితే వైరస్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో రైతులు ఇబ్బందులు పడకుండా పశువుల సంతను యదావిధిగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఆమెది ఆత్మహత్య కాదా..హత్యేనా..?!

**- చిత్రహింసలుచేసి కొట్టి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారా?**

**- నిర్భయంగా బయట తిరుగుతున్న కేసులోని ముద్దాయి**



**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :** ఉరవకొండ పట్టణంలో మూడు రోజుల క్రితం జరిగిన వివాహితది ఆత్మహత్య కాదని హత్యేనన్న వాదన బలంగా వినిపిస్తోంది. అదనపు కట్నం కోసం భర్త, అత్తారింటి వారు వేధింపులకు గురి చేయడమే ఆమె మరణానికి కారణమని పలువురు చెబుతున్నారు. ఇంట్లో ఉరి వేసుకొని చంపి ఆపై ఆత్మహత్య చేసుకుందని చిత్రీకరించారని అంటున్నారు. ఆమె మరణించడానికి ముందు 3 రోజులపాటు కనీసం భోజనం సైతం పెట్టకుండా కిరాతకంగా కొట్టి హింసించి ఆపై ఉరి వేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని పలువురు చెబుతున్నారు. పెళ్లైన నాటి నుండే ఆమెను అదనపు కట్నంగా పెళ్లి సమయంలో ఇస్తామన్న భూమిని తన పేరుపైన రిజిస్టర్ చేసి ఇవ్వాలని భర్త ,అతని కుటుంబ సభ్యులు ఒత్తిడి తెచ్చి పలుమార్లు పుట్టినింటికి పంపగా భూమి ఇవ్వడానికి ఆమె కుటుంబ సభ్యులు ఒప్పుకొని అల్లుడిని సర్దిచెప్పి పెద్దమనుషులతో పంచాయతీచేసి ఆమెను కాపురానికి పంపారని అంటున్నారు. పోలీసులు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసి అభంశుభం తెలియని వివాహితను హత్య చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా పోలీసులు వరకట్న వేధింపులతోనే వివాహిత ఆత్మహత్య చేసుకుందని ప్రాథమికంగా నిర్ధారణకువచ్చి మృతురాలి సోదరుడి పిర్యాదు మేరకు వివాహిత భర్త, అత్త, ఆడపడుచు, ఆడపడుచు భర్త, మేనమామపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే కేసులో ముద్దాయిగా ఉన్న అధికార పార్టీకు చెందిన ఒక వ్యక్తి నిర్భయంగా బయట తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. వివాహిత మరణించిన ఘటనలో దర్యాప్తు అనంతరం ఆయన పాత్ర లేకపోతే చార్జ్‌షీట్‌లో పేరు తొలగించవచ్చుగాని కేసులోని నలుగురిని అదుపులో ఉంచుకొని ఒకరిని మాత్రం బయటకు వదిలేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఆశలతో అత్తారింట్లో అడుగుపెట్టే కోడళ్లు ఇలా ఎవరూ అకాల మరణం పొందకుండా పోలీసులు కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి బాధ్యులకు శిక్షపడేలా చేసి అదనపు కట్నం కోసం భార్యలను వేదింపులకు గురి చేసే వారికి ఈ కేసు ఒక గుణపాఠం అయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**-కోనాపురం గ్రామ సమీపంలో ఘటన**



గాయపడిన మతిస్థిమితం సరిగ్గాలేని వ్యక్తిని ఆసుపత్రికి తీసుకొచ్చిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోనాపురం గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం సరిగ్గాలేని కాకినాడకు చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మోపిడి గ్రామానికి చెందిన ఆటో వేరుశెనగ లోడ్‌తో కోనాపురం గ్రామానికి వెళుతుండగా పొలాల్లోంచి మతిస్థి మితం సరిగ్గాలేని వ్యక్తి ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ఆటో అతన్ని బలంగా ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలుకాగా 108కు సమాచారం అందించారు. అయితే అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రమాదానికి కారణమైన ఆటోలోనే గాయపడిన వ్యక్తిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతనికి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ పరిశీలించారు.

## ఎట్టకేలకు వీరశైవ నగర్‌కు మొదలైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు

**-దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు**



రోడ్డు నిర్మాణం జరుగుతున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని వీరశైవ నగర్‌కు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులు 5 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను ఈ ఏడాది ఫిబ్రవరి 21న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఈ రోడ్డుకు భూమిపూజ చేసే ప్రారంభించారు. అయితే రోడ్డు నిర్మాణం మాత్రం రెండు రోజులకే అర్థాంతరంగా ఆగిపోయింది. దీంతో రోడ్డు నిర్మాణం కోసం మట్టిని సైతం తవ్వి వదిలేసిన ఫలితంగా చిన్నపాటి వర్షం వచ్చినా నీరు నిలబడి బురదమయంగామారి ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ క్రమంలో పత్రికల్లో పలుమార్లు ప్రత్యేక కథనాలు సైతం వెలువడ్డాయి. ఎట్టకేలకు స్పందించిన అధికార పార్టీ నాయకులు మంగళవారం 5 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణాన్ని పునఃప్రారంభించారు. రోడ్డు నాణ్యతగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, నాయకులు యం.బసవరాజు, ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, వడ్ల సలీమ్, మూలగిరిపల్లి ఓబన్న, అంగదాల అంజి, క్రిష్ణమూర్తి, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాపఠనం తోనే మేధా సంపత్తి



గ్రంథాలయంలో పఠనం చేస్తున్న విద్యార్థులు

**తాడిమర్రి, నవంబర్ 15 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఉదయాన్నే దిన పత్రికలు, అభ్యుదయ వాదుల చరిత్రలు పఠిచండం వల్ల మేధా సంపత్తి పెరుగుతుందని గ్రంథాలయ అధికారి శీనా నాయక్ అన్నారు. వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన విద్యార్థులతో కలిసి పుస్తక పఠనాన్ని చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశ నాయకుల చరిత్రను, అభ్యుదయ వాదుల వివరాలను, పురానాలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసిబ్బంది వీరనారప్ప, ఉన్నత పాఠశాల విద్యార్థులు, పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణశాఖమంత్రిని కలిసిన వైసిపి నాయకులు



మంత్రిని కలిసిన వైసిపి నాయకులు

**విడపనకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త :** జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అనంతపురంకు విచ్చేసిన రాష్ట్ర గృహ నిర్మాణశాఖమంత్రి జోగి రమేష్, అనంతపురం జిల్లా ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డిని విడపనకల్లు వైసిపి నాయకులు పాల్తూరు మాలింగ, డోనేకల్లు రాంబాబు, రేణుమాకులపల్లి సర్పంచు రామాంజినేయులు కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

